

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980
నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.140	203	231
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.149	216	246

ఉష్ణోగ్రత గరిష్ఠం 43.0 | కనిష్ఠం 23.4



నిర్మానుష్యంగా ఉన్న చెర్వుగట్టు ఆలయం

నల్లగొండ నిప్పుల గుండం

- రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రత
- మాడ్గులపల్లిలో 46.2 డిగ్రీలు నమోదు
- నల్లగొండ జిల్లాలో 12మండలాల్లో రెడ్అలర్ట్

యాదాద్రి, నల్లగొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా నిప్పులగుండాన్ని తలపిస్తోంది. ఈవేసవిలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు గరిష్ఠస్థాయిలో నమోదవుతున్నాయి. మంగళవారం రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నల్లగొండ జిల్లా మాడ్గులపల్లిలో 46.2 డిగ్రీలుగా నమోదైంది. ఈ ఏడాదిలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే మొదటిసారి. నల్లగొండ జిల్లాలోని 12 మండలాల్లో రెడ్అలర్ట్ జారీచేశారు.నాంపల్లిలో 45.9 డిగ్రీలు, చందంపేట 45.8 డిగ్రీలు, దామరచర్లలో 45.7 డిగ్రీలు, వేములపల్లి 45.7 డిగ్రీలు, అనుముల మండలంలో 45.6 డిగ్రీలు, అడవిదేవులపల్లి, మిర్యాలగూడలో 45.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. త్రిపురారం, గట్టుప్పల్‌లో 45.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.పెద్దవూరలో 45.0డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మిగతా అన్ని మండలాల్లో 41.1 డిగ్రీల ఉష్ణోగ్రత నుంచి 44.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు రోడ్డుపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా మునగాల మండల కేంద్రంలో 45.0 డిగ్రీలు, అత్యల్పంగా 41.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 10 మండలాల్లోనూ 43 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్‌లో గరిష్ఠంగా 44.7డిగ్రీలు, కనిష్ఠంగా ఆలేరు మండలం శారాజీపేటలో 41.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

వడదెబ్బతో ఇద్దరి మృతి

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామంలో వడదెబ్బతో యువకుడు మేథరి అనిల్‌కుమార్(32) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అనిల్‌కుమార్ గ్రామంలో చిన్నహోటల్ నడుపుతూ జీవిస్తున్నాడు. సోమవారం నకిరేకల్ వెళ్లిన అనిల్ కుమార్ సాయంత్రం పెర్కకొండారంలోని తన ఇంటికి వచ్చి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబసభ్యులు నల్లగొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. అదేవిధంగా చౌటుప్పల్ మండలం పంతంగి వద్ద గుర్తుతెలియని వృద్ధరాలు వడదెబ్బతో మృతిచెందింది.

యాదగిరికొండపై



యాదగిరిగుట్ట కొండపై ఎండ వేడిమితో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కాళ్లు కాలుతుండడంతో భక్తులు పరుగులు తీయడం కన్పించింది. వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడ్డారు.

నిర్మానుష్యంగా చెర్వుగట్టు

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలంలోని శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంపై ఎండప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కొన్నిరోజులుగా ఎండ తీవ్రతకు భక్తుల రాక తగ్గింది. ఎప్పుడూ కొద్దిమంది భక్తులతోనైనా సందడిగా ఉండే ఆలయ పరిసరాలు భక్తులు లేక నిర్మానుష్యంగా కన్పిస్తున్నాయి. మంగళవారం ఆలయ పరిసరాల్లో ఎవరూ కనిపించలేదు. వచ్చే కొద్దిపాటి భక్తులు కూడా ఉదయం 10గంటల్లోపు వచ్చి వెళ్తున్నారు. ఆలయ ప్రవేశం చేసేందుకు మెట్ల వద్ద క్యూలైన్ వరకు భక్తులకు ఎండ తగలకుండా చలువ పందిళ్లు, కాళ్లు కాలకుండా కొబ్బరినారతో చేసిన మ్యాట్‌లు వేశారు.



'పది'లో బాలికలదే హవా

ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో బాలికలు సత్తా చాటారు. బాలురు 93.95శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 96.24శాతంతో ముందంజలో ఉన్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లా విద్యార్థులు 95.06శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రశ్నపత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 1 నుంచి 15వ తేదీ వరకు అవకాశం కల్పించారు. అందుకు ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ వెల్లడించింది. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మే 16వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. రూ.50 అపరాధ రుసుముతో ప్రతీ పరీక్షకు రెండు రోజుల ముందు వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచిజూన్ 13వతేదీ వరకు ఉదయం 9.30 నుంచి 12.30గంటల వరకు నిర్వహించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)/ కోదాడ, నల్లగొండ, భానుపురి

- ఉమ్మడి జిల్లాలో 96.24శాతంతో ముందంజ
- మొత్తంగా 95.06శాతం ఉత్తీర్ణత
- రాష్ట్రస్థాయిలో సూర్యాపేటకు 6, నల్లగొండకు 9, యాదాద్రికి 25వ స్థానం

ఉమ్మడి జిల్లాలో గత నెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించగా, మొత్తం 40,281మంది విద్యార్థులు పరీక్ష రాశారు. వారిలో 38,292 మంది ఉతీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 19,263మంది పరీక్ష రాయగా, 18,513మంది (96.11శాతం) ఉత్తీర్ణ సాధించారు. బాలురు 10,099 మంది పరీక్ష రాయగా, 9,615మంది (95.21శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 9,164 మంది పరీక్షకు హాజరు కాగా, 8,898 మంది (97.10శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో పలు మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన 231 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 13మంది విద్యార్థులు 10జీపీఏ సాధించారు. ఒక ఎయిడెడ్ పాఠశాల, ఒక ఆశ్రమ పాఠశాల, 13 బీసీ వెల్ఫేర్, మూడు ప్రభుత్వ పాఠశాలలు, 10 కేజీబీవీ, నాలుగు మోడల్ స్కూల్‌లు, 97 ప్రైవేట్ పాఠశాలలు, నాలుగు ఆర్ఈఎస్, 8 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆరు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 84 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించాయి. శాలిగౌరారం మండలం పెర్కకొండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరికి,చిట్యాల మండలంలోని నేరడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరికి, మిర్యాలగూడటౌన్‌లోని బకాల్‌వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకరికి, బాలికల ఉన్నత పాఠశాలలో మరొకరికి 10జీపీఏ వచ్చింది.తిరుమలగిరి సాగర్ మండలంలోని తిరుమలగిరిలో జడ్పీ హైస్కూల్‌లో ఒకరు, మిర్యాలగూడ మండలం ఆలగడపలో ఒకరు, అనుముల మండలంలోని జడ్పీ హైస్కూల్‌లో ఒకరు, ఇదే మండలంలోని మారేపల్లిలో ఒకరికి, కనగల్ మండలంలోని వెంకటేశ్వర్‌రావు మెమోరియల్ స్కూల్‌లో ఒకరికి 10జీపీఏ వచ్చింది. జిల్లా రాష్ట్రస్థాయిలో తొమ్మిదో స్థానంలో నిలిచింది.

సూర్యాపేట జిల్లాలో మొత్తం 11,910మంది పరీక్ష రాయగా, 11,542మంది (96.91శాతం) ఉత్తీర్ణ సాధించారు. బాలురు 6,198మంది పరీక్ష రాయగా, 5,960మంది (96.16శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 5,712 మంది పరీక్షకు హాజరు కాగా, 5,582 మంది (97.72శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లా గత ఏడాది రాష్ట్రస్థాయిలో 15వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో 196 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎయిడెడ్ పాఠశాలలు మూడు, మరో పాఠశాల, ఒక ఆశ్రమ పాఠశాల, ఆరు బీసీ వెల్ఫేర్, ఏడు కేజీబీవీ, మూడు మోడల్ స్కూల్స్, 97 ప్రైవేట్ పాఠశాలలు, ఒక రెసిడెన్షియల్, నాలుగు మైనార్టీ రెసిడెన్షియల్, ఆరు సోషల్ వెల్ఫేర్, 80 జడ్పీ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

యాదాద్రి జిల్లాలో మొత్తం 9,108మంది పరీక్ష రాయగా, 8,237మంది (91.01శాతం) ఉత్తీర్ణ సాధించారు. బాలురు 4,571 మంది పరీక్ష రాయగా, 4,032మంది (88.21శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 4,537 మంది పరీక్షకు హాజరు కాగా, 4,205 మంది (92.68శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 68మంది 10జీపీఏ సాధించారు. అందులో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 31మంది ఉన్నారు. 75 పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో 39ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. గత ఏడాది జిల్లాలో 80.97శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సారి 9.5శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రస్థాయిలో జిల్లాకు 25వ స్థానం దక్కింది.

జిల్లాల వారీగా ఉత్తీర్ణత శాతం ఇలా..

జిల్లా	బాలురు	ఉత్తీర్ణత	శాతం	బాలికలు	ఉత్తీర్ణత	శాతం	మొత్తం	ఉత్తీర్ణత	శాతం
నల్లగొండ	10,099	9,615	95.21	9,164	8,898	97.10	19,263	18,513	96.11
సూర్యాపేట	6,198	5,960	96.16	5,712	5,582	97.72	11,910	11,542	96.91
యాదాద్రి	4,571	4,032	88.21	4,537	4,205	92.68	9,108	8,237	91.01
మొత్తం	20,868	19,607	93.95	19,413	18,685	96.24	40,281	38,292	95.06



ధాన్యం బస్తాలను వెంటనే ఎగుమతి చేయాలి



యర్కారంలో ధాన్యం ఎగుమతిని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేటరూరల్, ఏప్రిల్ 30: కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యర్కారం గ్రామంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. యర్కారం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 1,91,426 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి కలెక్టర్‌కు తెలిపారు.

కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు ఆవుదొడ్డి వీరయ్య 120బస్తాలు, రోశయ్య 275 బస్తాల ధాన్యం తీసుకరాగా వెంటనే ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు ఎగుమతి చేశారని, ఇప్పటివరకు ఎన్నడూ ఇంత తొందరగా కాంటాలు వేయలేదని కలెక్టర్‌తో చెప్పి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 12,755 రైతుల నుంచి 1,47,820 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల ఖాతాలో రూ.159 కోట్లు జమ చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేష్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి


సూర్యాపేట(కలెక్టరేట్): పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సద్దుల చెరువు వద్ద గల ఫిల్టర్‌బెడ్, వాటర్‌ట్యాంక్‌ను పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేట పాత వ్యవసాయ మార్కెట్ వద్ద ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో 88, 85 పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, లైటింగ్, ఇతర మౌలిక వసతులు పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్‌రెడ్డి, డీఈ రాజేందర్, ఏఈ వరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

శిక్షణకు హాజరుకాని వారిపై చర్యలు

ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరుకాని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఈనెల 6న నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో హాజరుకాని 38 మంది నుంచి వివరణ అడిగి తెలుసుకొని మాట్లాడారు. ఏ కారణం లేకుండా రానివారిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిని అభినందించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కె.హారిక పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏమార్కులు సాధించగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డీఈవో అశోక్, ఏడీ శైలజ, ప్రధానోపాధ్యయుడు రమణారెడ్డి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



10జీపీఏ సాధించిన పదో తరగతి విద్యార్థిని సన్మానిస్తున్న కలెక్టర్

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ లత

మద్దిరాల, ఏప్రిల్ 30: ధాన్యం కొనుగోలును అధికారులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లత అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఐకేపీ, మహిళా సమాఖ్య కేంద్రాలను పరిశీలించి ఆమె మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17శాతం మాత్రమే తేమ ఉండేలా చూడాలన్నారు. అనంతరం మద్దిరాల మండలంలోని కుంటపల్లి చెక్‌పోస్టును సందర్శించి అధికారులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఏవో వికాస్‌పాటిల్, నిర్వాహకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీచేసిన రైతులకు అందడం లేదు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద తెల్లరేషన్ కార్డు ఉన్న రైతులకు భూమి ఎంత ఉన్నా, ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. నిబంధనల కారణంగా రైతులను తొలగిస్తున్నా, కొత్త వారిని చేర్చకపోవడంతో ఏటా కేంద్ర సాయం పొందే రైతుల సంఖ్య తగ్గుతోంది.

- సూర్యాపేట సిటీ



కేంద్ర సాయం కోసం ఎదురుచూపు

- 2019 తర్వాత కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు
- ఐదుళ్లుగా వీరికి అందని పెట్టుబడి సాయం

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అందించే పెట్టుబడి సాయానికి కేంద్రం 2019 ఫిబ్రవరి 1వ తేదీని కటాఫ్‌గా నిర్ణయించింది. ఆ మరుసటి రోజు నుంచి భూములు కొనుగోలు చేసినా, వారసత్వం ద్వారా భూ బదలాయింపు జరిగినా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి జాబితాలో కొత్తగా నమోదు (న్యూ ఎంట్రీ) లేకపోవడంతో జిల్లా రైతులు ఐదేళ్లగా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో జోరుగా భూ క్రయ, విక్రయాలు

జిల్లాలో వ్యవసాయ భూముల క్రయ, విక్రయాలు ఏటా జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రంలో ధరణి అమలులోకి వచ్చాక చాలా మంది రైతుల వ్యవసాయ భూముల్లో మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. కొంతమందికి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు రాగా, మరి కొంత మందికి భూముల వివరాలు ధరణిలో కనిపించకపోవడం (మిస్సింగ్ ల్యాండ్స్), మరికొందరి భూములు నిషేధిత జాబితాలో చేరడం వంటివి జరిగాయి. దీంతో రైతులు అధికారుల చుట్టూ తిరిగినా మార్చే అధికారులులేక అవి అలాగే ఉండిపోయాయి.

జిల్లాలో కొంత మంది రైతులు భూ మార్పిడి చేసుకున్నారు. వీరి పేర్లు కూడా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో చేర్చడం లేదు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఆదేశాలు జారీ చేసి మార్పుల,చేర్పులకు అవకాశం ఇస్తే తప్పా వీరికి పెట్టుబడి సా యం అందే అవకాశం లేదు. పార్లమెంట్ ఎన్నికల తంతు ముగిశాక కేంద్రం కొత్త రైతుల వివరాల నమోదుకు అవకాశం కల్పించాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి సాయానికి దూరమైన రైతులు

కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు, వారసత్వంగా భూమిని పొందిన కుటుంబ సభ్యులు, భూమార్పిడి చేయించుకున్న వ్యక్తులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వర్తించే అవకాశం లేదు. దీంతో జిల్లా లో చాలా మంది రైతులు పెట్టుబడి సాయం పొందలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు వారి వివరాలను మీ-సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలి. ఆధార్‌కు సెల్‌ఫోన్ నంబర్ అనుసంధానం లేకపోవడం, ఒకటి కంటే ఎక్కువ ఫోన్ నెంబర్లు లింకు చేసి ఉండటం, బ్యాంకు లావాదేవీలు చేయకుండా ఉన్న బ్యాంకు ఖాతాలను తొలగించకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు ఆధార్ కార్డుకు అనుసంధానం లేకపోవడం, ఈ-కేవైసీ చేయించుకోకపోవడంతో చాలమంది రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. పథకం ప్రారంభించిన రోజుల్లో జిల్లా మొత్తంలో 1,55,156 మంది రైతులకు పెట్టుబడి సాయం అందింది. ప్రస్తుతం ఈ పథకం ద్వారా జిల్లాలో 1,10,440 మంది రైతు లు మాత్రమే లబ్ధి పొందుతున్నారు. 2019 ఫిబ్రవరి 1 తర్వాత జిల్లాలో 23 మండలాల్లో భూ క్రయ, విక్రయాలు జరిగాయి. భూములు కొనుగో లు చేసిన, వారసత్వంగా భూములు పొందిన రైతులకు డిజిటల్ పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చాయి. జిల్లాలో సుమారు 20 వేలమందికి పైగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను గత ప్రభుత్వం మంజూరు చేసింది. కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన రైతుల పేర్లు చేర్చకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6,000 పెట్టుబడి సాయం అందడం లేదు.

కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలి

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతుల వివరాలను నమోదు చేయడానికి అవకాశం లేదు. 2019 ఫిబ్రవరి 1ని ఈ పథకానికి కటాఫ్ తేదీగా అప్పుడు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. కటాఫ్ తేదీ కంటే లోపు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులను మాత్రమే ఈ పథకానికి అర్హులు. రైతుల పేర్లు, భూ వివరాలను ఆన్‌లైన్ చేశాం. 2019 కంటే ముందు పేర్లు నమోదు చేసిన రైతులకు ఏటా కేంద్ర పెట్టుబడి సాయం రూ.6,000 పొందుతున్నారు. 2019 తర్వాత పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన రైతుల వివరాలను ఆన్‌లైన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.

- శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి

మండలాల వారీగా లబ్ధిదారులు ఇలా..

అనంతగిరి	4,818
ఆత్మకూర్(ఎస్)	6,325
చిలుకూరు	5,828
చింతలపాలెం	3,450
చివ్వెంల	5,204
గరిడేపల్లి	7,476
జాజిరెడ్డిగూడెం	4,176
కోదాడ	6,241
మద్దిరాల	3,875
మఠంపల్లి	4,447
మేళ్లచెర్వు	4,172
మోతె	5,447
మునగాల	3,869
నడిగూడెం	4,139
నాగారం	4,358
నేరేడుచర్ల	3,641
నూతనకల్	4,322
పాలకవీడు	3,105
పెన్‌పహాడ్	5,830
సూర్యాపేట	6,068
తిరుమలగిరి	4,966
తుంగతుర్తి	4,621
మొత్తం	1,10,440

మట్టపల్లిలో సుదర్శన నారసింహ హోమం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

మఠంపల్లి, ఏప్రిల్ 30: దేశ ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. యాజ్ఞికకర్త సుధీర్‌శర్మ బృందం మట్టపల్లి లక్ష్మీనృసింహుండి సన్నిధిలో టీటీడీ కల్యాణ మండలంలో హోమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ ప్రారంభించారు. దేశంలో జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులతో పాటు అహింస ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హోమం నిర్వహిస్తున్నట్లు సుధీర్ శర్మ తెలిపారు. మే 10వరకు మట్టపల్లి దేవస్థాన సహకారంతో నిత్యం హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మట్టపల్లిలో నిత్యారాధనలు

మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం నిత్యారాధనలు కొనసాగాయి. ఆలయంలో వేకువజామున సుప్రభాతసేవ, నిత్య అగ్నిహోత్రి, మూలవిరాట్ స్వామికి పంచసూక్త విధానంగా పంచామృతాభిషేకం చేశారు. అనంతరం కల్యాణతంతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణామాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, నరసింహామూర్తి, లక్ష్మీనరసింహమూర్తి, సీతారామశాస్త్రీ, శేషగిరిరావు, రాజష్, రమేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కల్యాణతంతు నిర్వహిస్తున్న వేదపండితులు

బాధ్యతల స్వీకరణ

సూర్యాపేటలీగల్, ఏప్రిల్ 30: సూర్యాపేట ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగా ఎస్.గోవర్ధన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు సాధారణ పరిపాలనలో భాగంగా జరిగిన బదిలీల్లో ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ జిల్లా జడ్జిగా పనిచేస్తున్న జి.రాజగోపాల్ ఖమ్మం ప్రిన్సిపల్ జడ్జిగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాష్ట్ర న్యాయ సేవాసంస్థ సభ్య కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.గోవర్ధన్‌రెడ్డి వచ్చారు.



బాధ్యతలు తీసుకుంటున్న ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎస్.గోవర్ధన్‌రెడ్డి

క్షేత్రపాలకుడికి నాగవల్లి దళార్చనలు



నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 30: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లి దళార్చనలు, స్వామికి నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. విష్ణుపుష్కరిణి చెంత ఆంజనేయస్వామిని పంచామృతాభిషేకం జరిపిన అర్చకులు అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లి దళార్చనలు చేపట్టారు. ప్రధానాలయంలోని స్వయంభూలను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచరాత్రాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. కొండపైన అనుబంధ శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేతా రామలింగేశ్వరస్వామికి ముఖమండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్యరుద్రహవనం కొనసాగాయి. అనుబంధ పాతగుట్ట ఆలయం, విష్ణుపుష్కరిణి, కొండపైన శివాలయంలోని ఆంజనేయస్వామిని ఆరాధిస్తూ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.20,00,746 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

ప్రసాద కౌంటర్ ప్రారంభం

కొండపైన శివాలయం సమీపంలో నూతనంగా ప్రసాద కౌంటర్‌ను ఆలయ ఈవో భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి ప్రారంభించారు. భక్తుల రద్దీ దృష్ట్యా మరో కౌంటర్‌ను ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రసాదాల కౌంటర్‌లోనే టికెట్ పొంది కొత్తగా ఏర్పరచిన కౌంటర్ వద్ద ప్రసాదాలు పొందొచ్చని ఈవో తెలిపారు.

కార్డెన్ సెర్చ్‌లో వాహనాలు సీజ్

మునగాల రూరల్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ముగ్గురు ఎస్‌ఐలు, 15 మంది కానిస్టేబుళ్లు, ఆరుగురు హోంగార్డులు, 10 మంది కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

ఇక్కడ కార్మిక, కర్షకులెక్కువ...

● గెలుపు కోసం వారి మద్దతు అవసరమే



మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 30 : పనిగంటలు తగ్గించాలని, కార్మికుల హక్కుల సాధన కోసం రక్తం చిందించి అమరులైన నాయకుల స్మారకార్థం ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు నిర్వహించే పండుగే మేడే. ఉమ్మడి జిల్లాలో కార్మిక, కర్షకులు ఎక్కువగానే ఉంటారు. అందులో మిర్యాలగూడ ప్రాంతంలో వీరి సంఖ్య మరింతగా ఉంటుంది. 1962లో పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడిన మిర్యాలగూడ నియోజకవర్గంలో కార్మిక, కర్షకులే ఎక్కువగా ఉండేవారు. నాలుగున్నర దశాబ్దాలుగా పార్లమెంట్ నియోజకవర్గంగా దేశానికి పరిచయమున్న ఈ లోక్‌సభ స్థానం 2008లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో రద్దయింది. కార్మిక, కర్షకులతో పాటు రైతులు అధికంగానే ఉండటంతో ఇక్కడి ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు అభ్యర్థులు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలకు కంచుకోటగా ఉండి తెలంగాణ రాష్ట్రోద్యమంలో కీలకపాత్ర పోషించిందీ ప్రాంతం.

గెలుపు కోసం మద్దతు అవసరమే

పార్లమెంట్ నియోజవర్గానికి 12 పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలో హోరాహోరీగా పోరాడాయి. తొలిసారిగా జరిగిన ఎన్నికలో సీపీఐ గెలుపొందగా కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సార్లు విజయం సాధించింది. ఇక సీపీఎం మూడు సార్లు విజయఢంకా మోగించింది. అయితే ఆయా పార్టీల అభ్యర్థులు పార్లమెంట్‌లో అడుగిడేందుకు కూడగట్టిన మద్దతులో కార్మిక, కర్షకుల పాత్ర కీలకం. అందుకే ప్రస్తుత ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఇక్కడి కార్మికుల ఓట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కూలీల చౌరస్తా, హమాలీల అడ్డాలో ప్రచారం సాగిస్తున్నారు.

ఐక్య పోరాటాలకు నాంది పలికేదిక్కడే..

వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా ఉన్న ఈ ప్రాంతంలో కార్మికులు ఎక్కువగానే ఉన్నారు. అందుకే ఐక్య పోరాటాలకు నాంది పలికేదిక్కడే. అయితే కాలంతో పాటు మారుతున్న పరిస్థితుల్లో ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నాయి. ఆయా పార్టీలు కార్మిక విభాగాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే మే డే రోజును వారంతా పండుగ వాతావరణంలో జరుపుకుంటారు. వాడవాడలా జెండా ఆవిష్కరించి కోలాట ప్రదర్శనలతో వేలాది మంది మే డే జెండాలు చేతబూని ర్యాలీలు నిర్వహిస్తారు. ప్రతిష్టాత్మక లోక్‌సభ ఎన్నికల తరుణంలోనే మే డే రావడం కార్మిక, కర్షకులలో నూతనోత్తేజం నింపుతుండగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు వారి ఆశీస్సుల కోసం ఆరాటపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో 90వేల మంది కార్మికులు

కోదాడ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో సుమారు 90 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అంతేకాక ఇటీవల కాలంలో ప్రభుత్వ రంగంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య పెరిగింది. వీరందరికీ పనిగంటలు, కనీసవేతన చట్టం అమలు కావడంలేదు.



ఎడ్ల బండలాగుడు పందేలను చూసేందుకు తరలివచ్చిన ప్రజలు

సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ గిత్తల హవా

మఠంపల్లి, ఏప్రిల్ 30 : సూర్యాపేట జిల్లా శుభవార్త చర్చి తిరునాళ్లను పురస్కరించుకుని శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల ఎడ్ల పందేలు ముగిశాయి. సోమవారం అర్ధరాత్రి వరకు జరిగిన ఫైనల్స్‌లో పోటాపోటీగా గిత్తలు పందేలాల్లో పాల్గొన్నాయి. 10 జతల గిత్తలు పోటీపడగా గుంటూరు జిల్లా గిత్తలు విజయఢంకా మోగించాయి. 1, 2, 4 స్థానాలను గెలుచుకున్నాయి. 3వ స్థానం పల్నాడు, 5వ స్థానం కృష్ణ, 6వ స్థానం బాపట్ల జిల్లా గిత్తలు బహుమతులు గెలుచుకున్నాయి. ఎండతీవ్రత దృష్టిలో ఉంచుకొని సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి వరకు పోటీలు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షుడు గాదె జయభరత్‌రెడ్డి తెలిపారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, ఫాదర్ మార్టిన్ పసల, బ్రదర్ వినోద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శౌరెడ్డి, జడ్డు జల బాల్‌రెడ్డి, కె.చిన్నపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలశౌర్రెడ్డి, గాదె పవన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి చర్చి పెద్దలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు రెండు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు, ప్రేక్షకులు తరలి రావడంతో వీవీ మైదానం కోలాహలంగా మారింది.

నర్లకుంట కబ్జా

- 74లో మిగిలింది 20 ఎకరాలే
- కబ్జా విలువ సుమారు రూ.15 కోట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- అక్రమణను అడ్డుకున్న మత్స్యకారులు



ఆనవాళ్లు కోల్పోయిన నర్లకుంట చెరువు. చెరువులో పెద్ద కందకాలు తీసిన దృశ్యం



త్రిపురారం, ఏప్రిల్ 30 : ఊరికి ఉపకారం చేసే నీటి కుంటనే చెరపట్టారు. కుంటను కాపాడాల్సిన వారే కబ్జాదారుల అవతారమెత్తారు. ఇప్పటికే జీవనోపాధి కోల్పోయి ఆవేదనలో ఉన్న మత్స్యకారులు చెరువు ఆక్రమణలు నిలిపివేసి, కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్లకంటిగూడెంలోని నర్లకుంట చెరువు 74.7 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇది ఒకప్పుడు మత్స్యకారులకు జీవనాధారంగా ఉండేది. కాలక్రమేణ వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో చెరువులోకి నీటి ప్రవాహం తగ్గింది. ఇదే అదనుగా భావించిన చెరువు చుట్టుపక్కన పొలాలు ఉన్న పలువురు చెరువుకబ్జాకు తెరలేపారు. ఈ ఏడాది చెరువులో నీటి తడి లేకపోవడంతో పెద్ద ఎక్స్‌కవేటర్లతో కొద్దిరోజులుగా లోతైన గాతులు పెట్టి చెరువులో మట్టి పోసి కబ్జాకు పాల్పడటం మొదలుపెట్టారు. చెరువు విస్తీర్ణం 74 ఎకరాలు ఉండగా సుమారు 54 ఎకరాలు వరకు మట్టిపోసి ఆక్రమించారు. డోజర్ ట్రాక్టర్‌తో ఎప్పటికప్పుడు పోసిన మట్టిన చదునుచేస్తున్నారు. దాంతో చివరకు కేవలం 20ఎకరాలు మాత్రమే మిగిలింది. చెరువు కబ్జా చేసి తమ పొట్టకొట్టవద్దంటూ మత్స్యకార సంఘం సభ్యులు కబ్జా పనులను అడ్డుకున్నారు. ఎన్ఎస్‌పీ అధికారులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చెరువులో ఆక్రమణదారుల చర్యలను నిలిపివేశారు. కబ్జాదారులపై మత్స్యకారులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. చెరువులో ఇప్పటి వరకు అన్యాక్రాంతమైన భూమి విలువ సుమారు రూ.15 కోట్ల వరకు ఉంటుందని మత్స్యకారులు చెపుతున్నారు. చెరువులు కబ్జా గురవుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మత్స్యకారులు వాపోతున్నారు. చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు.

ఆక్రమణలు తొలగించాలి



నర్లకుంట చెరువును చుట్టు ఉన్న పొలాలు ఉన్న వాళ్లు పూర్తి స్థాయిలో కబ్జా చేశారు. చెరువులోకి నీటి ప్రవహాన్ని అడ్డుకోవడానికి పెద్దకందకాలు తవ్వారు. ఆక్రమించి న భూమిలో మట్టిపోసి ట్రాక్టర్‌తో చదును చేస్తున్నారు. అధికారులు స్పందించి చెరువు ఆక్రమణలను తొలగించాలి.

\- కొప్పు సోమయ్య,

కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం



మత్స్యకారులకు జీవనాధరంగా ఉన్న చెరువులు కబ్జాకు గురవుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దాంతో కబ్జాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నర్లకుంట చెరువును రోజుల తరబడి ఆక్రమిస్తున్నారు. అక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి.

\- సింగం ముత్తయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు

ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తాం

నల్లకుంట చెరువు ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. విచారణ చేసి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేసులు నమోదు చేయిస్తాం.

\- నరేష్, ఎన్ఎస్‌పీ, జేఈ

పేదల బతుకుల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్



చివ్వెంల సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

ఆత్మకూర్(ఎస్)/ చివ్వెంల / పెన్‌పహాడ్, ఏప్రిల్ 30: పేదల బతుకుల్లో కాంగ్రెస్ పార్టీ వెలుగులు నింపిందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి, తన కుమారుడు కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్ మం డలాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రజల ఆస్తులను అమ్మి దేశాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. కృష్ణా జలాలను పాలేరు నుంచి సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. సూర్యాపేట నియోజవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో లేకుంటే ప్రజలు బానిసలుగానే ఉండేవారన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్ నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే పేదల సంక్షేమ కోసం కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, నల్లగొండ, సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, చెవిటి వెంకన్నయాదవ్, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షుడు కందాళ వెంకటరెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, గోదాల రంగారెడ్డి, సామ మల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా చివ్వెంల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, మాజీ జడ్పీటీసీ చింతమల్ల రమేష్, అమరారపు శ్రీనివాస్, వేములపల్లివాసు దేవరావు పాల్గొన్నారు.పెన్‌పహాడ్‌లో చకిలం రాజేశ్వర్‌రావు, తూముల భుజంగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, అనురాధ, పిన్నాని కోటేశ్వర్‌రావు, అడ్డి కేశవులు, కోట మల్లికార్జున, సముద్రాల రాంబాబు, రామినేని శ్రీనివాస్, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయం: జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్‌రెడ్డి

మర్రిగూడ, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో 16 ఎంపీ సీట్లు బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 25 ఏళ్లలో పథకాలు పూర్తి అవుతాయని ప్రకటించడం సిగ్గు చేటన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పల్లె రవికుమార్, బచ్చు రామకృష్ణ, ఇంచార్జి ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపీపీలు అనంతరాజుగౌడ్, మెండు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉరిపక్క సరితనగేష్, మునగాల వెంకటేశ్వర్‌రావు, చాంద్‌పాషా, లక్ష్మారెడ్డి, అచిని బీరప్ప, నల్ల యాదయ్యగౌడ్, జేపీ పలువురు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించాలి



కేతేపల్లిలో ప్రసంగిస్తున్న జహంగీర్

నకిరేకల్ / కేతేపల్లి, ఏప్రిల్ 30 : దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలని భువనగిరి భువనగిరి ఎంపీ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ కోరారు. మంగళవారం ఆయన నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పదేళ్లుగా అన్నివర్గాల ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎం అభ్యర్థిని గెలిపించాలన్నారు. ధనబలానికి సేవా బలానికి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. నకిరేకల్ ప్రచారంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాళ ప్రమీళ, బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, యానాల కృష్ణారెడ్డి, బచ్చుపల్లి ప్రకాష్‌రావు, ఆకుల భాస్కర్, సాకుంట్ల నర్సింహ్మా, ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక కృష్ణ పాల్గొన్నారు. కేతేపల్లి ప్రచారంలో సీపీఎం నాయకులు ఏశ్న అశోక్‌రెడ్డి, సీహెచ్. లూర్దుమారయ్య, ఎల్.రాజు, శ్రీను, కె.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని బీజేపీ మారుస్తుంది

చిట్యాల, ఏప్రిల్ 30 : కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా చిట్యాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. రాజ్యాంగం మార్చకుండా ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేయడం సాధ్యం కాదన్నారు. బీజేపీ మతం పేరుతో, దేవాలయాలతో పేరుతో రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, శీలా రాజయ్య, బొబ్బల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 30: యాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన బాత్క లింగయ్య గొర్రెలమందపై సోమవారం రాత్రి కుక్కలు దాడిలో 12గొర్రెలు మృతి చెందాయి. ఉదయం గొర్రెల పాకలో మృతి చెందిన గొర్రెలను చూసి బాత్క లింగయ్య బోరున విలపించారు.

బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం: రాజగోపాల్‌రెడ్డి



వలిగొండ రోడ్‌షోలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చండూరు / చిట్యాల / వలిగొండ, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకట ఒప్పందాలు ఉన్నాయని, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. భువనగిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం చండూరు, చిట్యాల, వలిగొండ మండలాల్లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడారు. వంద రోజుల్లో హామీలు అమలుచేయడంలేదని కేసీఆర్ అసత్య ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. ఏదేమైనా ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు. చండూరు రోడ్‌షోలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.చిట్యాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, దైద రవీందర్, దుబ్బాక నర్సింహారెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, గుడిపాటి లక్ష్మినర్సు, ఎద్దులపురి కృష్ణ పాల్గొన్నారు. వలిగొండ రోడ్‌షోలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వైస్ఎంపీపీ ఉమా బాలనర్సింహ, నాయకులు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, కొమురయ్య, సహదేవ్, రవి, యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి ఆత్మహత్య



బిచ్చు(ఫైల్)

పెద్దవూర, ఏప్రిల్ 30 : అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం ఊరబావితండాలో చోటుచేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం పూల్యతండాకు చెందిన ధనావత్ బిచ్చు(62) ఊరబావితండాకు చెందిన అంగోతు స్వామి వద్ద జీతం ఉంటూ జీవనం గడుపుతున్నాడు. సోమవారం స్వగ్రామానికి వచ్చి తిరిగి సాయంత్రం ఊరబావితండాకు వెళ్లాడు. తండా శివారులో వరద కాలువ పక్కన చెట్టుకు ఉరివేసుకున్నాడు. మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన తండావాసులు బిచ్చును గమనించి కుటుంబ సభ్యులను సమాచారం అందించారు. బిచ్చు మృతిపై అనుమానాలున్నాయని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. బిచ్చుకు భార్య మౌలీ, కుమారులు నాగు, రాంబాబుతో పాటు కుమార్తె ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు

రాజాపేట, ఏప్రిల్ 30 : యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలో ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నెమిల గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన గవ్వల భాను(29) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కొన్నిరోజులుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భాను మనస్థాపంతో తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ తెలిపారు.

6.2 కిలోల కణితిని తొలగించిన కిమ్స్ వైద్యులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 : నార్కట్‌పల్లిలోని కామినేని వైద్య విద్యా కళాశాల ఆసుపత్రి వైద్యులు మహిళ శస్త్రచికిత్స ద్వారా కడుపులోంచి భారీ పరిమాణంలోని కణితిని తొలగించారు. నార్కట్‌పల్లి మండలానికి చెందిన అనూష అనే యువతి కొన్ని రోజులుగా తీవ్రమైన నడుంనొప్పితో బాధపడుతోంది. నొప్పి నివారణ కోసం వివిధ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకున్నా ఉపశమనం లభించలేదు. దీంతో పలువురి సూచన మేరకు నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి వచ్చి గైనకాలజిస్టులను సంప్రదించింది. వైద్య పరీక్షల అనంతరం యువతి అండాశయంలో 6.2 కిలోల కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించి, ఉచితంగా శస్త్రచికిత్స చేసి తొలగించారు. కణితిని తొలగించి అనూష ఆరోగ్యం కుదుటపడేలా చేసిన వైద్య బృందానికి బాధితురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రలోభాల నియంత్రణకు తనిఖీలు

భువనగిరి టౌన్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రలోభాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు డీసీపీ ఎం రాజేష్‌చంద్ర మంగళవారం తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి మంగళవారం వరకు జిల్లా వ్యాప్తంగా రూ.7.76లక్షల నగదు, 35.85 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, 20మంది రౌడీషీటర్స్‌ను బైండోవర్ చేశామన్నారు. మే 13వరకు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మర్రిగూడ, ఏప్రిల్ 30: కిరాణ దుకాణంలో మద్యం విక్రయిస్తున్నట్లు పట్టుకున్నట్లు నల్లగొండ జిల్లా మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు. తిరుగండ్లపల్లి గ్రామంలోని మనగోల గిరికి చెందిన బాలాజీ కిరాణం దుకాణంలో 180 బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

బొందుగులలో ఐదు ఇళ్లలో చోరీ

రాజాపేట, ఏప్రిల్ 30 : యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో సోమవారం రాత్రి ఐదు ఇళ్లలో చోరీజరిగింది. రెండు గ్రాముల బంగారం, 25 తులాల వెండితో పాటు రూ.70వేల నగదు చోరీ జరిగినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని మర్ల మల్లేష్, బాల్ద శ్రీశైలం, అమ్రరాజు బాలనర్సయ్య సిద్దులు, శనిగరం యాదగిరి, ఇళ్లకు తాళం వేసి ఇతర గ్రామాలకు వెళ్లడంతో చోరీకి పాల్పడినట్లు ఆయన తెలిపారు. క్లూస్ టీం రప్పించి వివరాలను సేకరించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు ఆయిల్‌పాం తోట దగ్ధం

తిప్పర్తి, ఏప్రిల్ 30 : ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకొని ఆయిల్‌పాం తోట దగ్ధమైంది. ఈ ఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం సర్వారం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తీగల నర్సింహారావు ఐదేళ్లుగా ఐదు ఎకరాల్లో ఆయిల్‌పాం తోటలను సాగు చేస్తున్నాడు. కాగా తోటకు దూరంగా ఉన్న కాల్వలో ఉపాధి కూలీలు కంపకు నిప్పుపెట్టి ఇళ్లకు వెళ్లారు. అనంతరం సాయంత్రం 4 గంటల సమయంలో వీచిన గాలులకు మంటలు ఆయిల్ తోటకు అంటుకున్నాయి. అది గమనించిన తోట యజమాని నల్లగొండ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అదుపుచేశారు. కాగా అప్పటికే 40 చెట్లు పూర్తిగా కాలిపోయినట్లు రైతు తెలిపారు. అధికారులు తోటను పరిశీలించి తనకు నష్ట పరిహారం అందజేయాలని రైతు కోరారు.

కేతేపల్లి మండలంలో

కేతేపల్లి, ఏప్రిల్ 30: యాసంగి వరి కొయ్యలకు గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన నిప్పుతో దాదాపు రూ.30వేల విలువైన వరి గడ్డి, బోరు పైపులు, బోరు మోటారు కేబుల్ వైర్లు కాలిబూడిదైంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామ శివారులో బొందవాగు డొంక వెంట ఉన్న వ్యవసాయ భూముల్లో గుర్తుతెలియని వ్యక్తులు మధ్యాహ్నం వరి కొయ్యలకు నిప్పంటించారు. ఆ సమయంలో గాలి ఉధృతి అధికంగా ఉండడంతో మంటలు ఎగిసి చుట్టుపక్కల పొలాలకు వ్యాపించాయి. ఈ క్రమంలో వీరబోయిన అబ్బయ్య పొలంలో 50కట్టల గడ్డికి నిప్పు అంటుకుని దగ్ధమైంది. పరిసరాల్లోని వ్యవసాయ బోర్ల పైపులు, కేబుల్ వైర్లు కాలిబూడిదయ్యాయి.

'పది' పరీక్షల్లో విద్యార్థుల సత్తా



సూర్యాపేట జయ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం



చెన్నబోయిన పల్లవి 10/10జీపీఏ



మోదాల విశ్వశ్రీ 10/10జీపీఏ



ఎర్ర కీర్తిప్రియ 10/10జీపీఏ



పవన్‌కుమార్ 10/10జీపీఏ



నవ్యత 10/10జీపీఏ



సమంత 10/10జీపీఏ



కల్పన 10/10జీపీఏ



ధరావత్ తాన్వి (9.8 జీపీఏ)



తోట శివనాగమణి 9.7/10జీపీఏ

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

73మంది 'జయ' పాఠశాల విద్యార్థులకు 10/10జీపీఏ

పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని 'జయ' పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. 73 మంది విద్యార్థులు 10/10జీపీఏ, 64మంది 9.8జీపీఏ 57మంది విద్యార్థులు 9.7జీపీఏ, 46 మంది విద్యార్థులు 9.5జీపీఏ, 333మంది విద్యార్థులు 9జీపీఏ సాధించారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ జ్యోతి అభినందించారు.

● జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్‌రెడ్డి తెలిపారు. 28 మంది విద్యార్థులు 10/10జీపీఏ, . 16మంది 9.8జీపీఏ సాధించారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ మురళీధర్, అభినందించారు.

●సూర్యాపేటలోని త్రివేణి పాఠశాల విద్యార్థుల డి.హరిణి, పి.భవ్యారెడ్డి 10/10జీపీఏ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పి.హరి తెలిపారు. ముగ్గురు 9.8జీపీఏ, 10మంది 9జీపీఏ సాధించారన్నారు.

● జిల్లా కేంద్రంలోని న్యూమిలీనియం పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్ తెలిపారు. నలుగురు విద్యార్థులు 10జీపీఏ సాధించారన్నారు.

● సూర్యాపేటలోని సృజన పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించినటు ఎం.శ్రీనివాసరావు తెలిపారు. తొమ్మిది మంది విద్యార్థులు 10జీపీఏ, ఐదుగురు 9.8జీపీఏ, 10మంది వి 9.7 జీపీఏ సాధించారన్నారు.

● జిల్లా కేంద్రంలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ మాలి కవిత తెలిపారు. ముగ్గురు విద్యార్థులు (బి.అమృత, ఆశ్విని, డి.సౌమ్య 10జీపీఏ, ఒకరు 9.8జీపీఏ, ముగ్గురు 9.7 జీపీఏ సాధించారన్నారు.

● సూర్యాపేట మండలంలోని ఆదర్శ పాఠశాల, శాస్త్ర పాఠశాల విద్యార్థులు పదుల సంఖ్యలో 10/10జీపీఏ సాధించారు. విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, శాస్త్ర పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్ అభినందించారు.



సూర్యాపేటలో న్యూమిలీనియం పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్

ఆత్మకూర్(ఎస్)మండలంలోని 93.04శాతం ఉత్తీర్ణత

ఆత్మకూర్ (ఎస్) మండలంలో 93.04శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో 357మందికి విద్యార్థులకు 335మంది ఉత్తీర్ణత సాధించారు. 212మంది బాలురకు 198మంది, 145మంది బాలికలకు 137మంది ఉత్తర్ణత సాధించారు. గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారు.

పెన్‌పహాడ్‌లో 99శాతం ఉత్తీర్ణత

పెన్‌పహాడ్ మండలంలో పదో తరగతి పరీక్షల్లో 99శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 98శాతం, బాలికలు 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రవి తెలిపారు. మండలంలోని అనాజీపురం, భక్తాళాపురం, చీదెళ్ల, గాజుల మల్కాపురం, లింగాల, నాగులపాటి అన్నారం జడ్పీ హైస్కూళ్లలో, ఎంజేపీటీబీసీడబ్ల్యూ(సింగారెడ్డిపాలెం)లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. పెన్‌పహాడ్ జడ్పీ హైస్కూల్‌లో 60మంది విద్యార్థులకు 59మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ఎంఎస్ పెన్‌పహాడ్‌లో 85మంది విద్యార్థులకు 83మంది ఉత్తీర్ణత సాధించారు. దరావత్ తాన్వి 9.8జీపీఏ సాధించింది. కేజీబీవీ పెన్‌పహాడ్‌లో 29మందికి 28మంది ఉత్తీర్ణత సాధించారు.



హుజూర్‌నగర్‌లో గ్రీన్‌వుడ్ విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

హుజూర్‌నగర్ మండలంలో..

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు 84మంది పదో తరగతి పరీక్షలు రాయగా, 83మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 10 మంది విద్యార్థులు 10/10జీపీఏ సాధించారు. విద్యార్థులు కుసుమ వర్షిత, ఎండీ ముస్కాన్, వల్లబుదాసు శ్రీనిధి, ఉల్లెందుల నాగచైతన్య, నాగమళ్ల ఓంతేజ, కె.సుమంత్‌రెడ్డి, జి.వైష్ణవి, మాధవరాయనిగూడెంకు చెందిన మోదాల విశ్వశ్రీ, కృష్ణవేణి పాఠశాలకు చెందిన కట్రావుల స్పందన, నాగళ్ల ఇందుశ్రీ 10/10 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ తుమ్మా సరితమర్రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కరస్పాండెంట్ కృష్ణారావు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలకు చెందిన 67మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 12మంది విద్యార్థులు 10/10 జీపీఏ, మరో ఎనిమిది విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణారావు, తెలిపారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు తన్విత్‌రెడ్డి, శ్రీజ, కీర్తిప్రియ, వేదాంత్, ఆదిల్, శ్రీలక్ష్మి, లక్ష్మీచరిత, మీనాక్షి, దయానా, అస్మిత, వెన్నెల మహిత, నవీన్‌ను ప్రిన్సిపాల్ వెంకటరమణారావు, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

● హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని గోవిందాపురానికి చెందిన తోట శివనాగమణి ఇంగ్లీష్ మీడియంలో 9.7 జీపీఏ సాధించింది. ఇంగ్లిషు మీడియంలో 56మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54మంది ఉత్తీర్ణత సాధించారని, తెలుగు మీడియంలో 20మందికి 16మంది ఉత్తీర్ణత సాధించారని లతీఫ్ తెలిపారు.

● హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండీఆర్ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. 37మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణత సాధించారు. చింతల భవ్యశ్రీ 10/10 జీపీఏ, 13 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించినట్లు ఎండీఆర్ విద్యా సంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, ఏవో నర్సిరెడ్డి అభినందించారు.

● గరిడేపల్లి మండలంలోని 11జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 235 మంది విద్యార్థులకు 215 మంది ఉత్తీర్ణత సాధించి 91.40శాతంగా ఫలితాలు సాధించారు. గాను గుబండ. వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన షేక్ జానీబీ, సీహెచ్ మానస, ఆదర్శ పాఠశాలకు చెందిన హేమంత్‌రెడ్డి, మనోజ్‌లు 8.8 జీపీఏ సాధించారు. మండలంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లిషు మీడియం, గరిడేపల్లి, గానుగుబండ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి.

● మేళ్లచెర్వు మండలంలో 94శాతం ఉత్తీర్ణత సాధించారు. 350మందికి 329మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని రామాపురం గ్రామంలోని ప్రియ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థిని షేక్ ఆయేషా ఫాహిమా 10/10జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

●చింతలపాలెం మండలంలో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. 309మందికి 297మంది ఉత్తీర్ణత సాధించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని సీతా మెమోరియల్ స్కూల్ విద్యార్థినులు డి.తేజస్విని, ఎం.తనూజ, ఎస్.ప్రాంచి 10/10జీపీఏ సాధించగా, దొండపాడు గ్రామంలో విష్ణు విద్యానికేతన్‌కు చెందిన వై.ఫణింద్రకుమార్, ఆర్.అక్షర సాయి, ఎస్.ఉమాదేవి 10/10జీపీఏ సాధించారు.

గురుకుల విద్యార్థుల ప్రభంజనం

నేరేడుచర్ల మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. మండలంలోని చిల్లేపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఆరుగురు, రామాపురం గురుకుల పాఠశాలలో ఒకరు 10/10జీపీఏ సాధించడంతో పాటు, విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎంలు అనిత, వెంకటప్పయ్యలు తెలిపారు. అంజలి స్కూల్‌లో ఇద్దరు, పినాకిల్ స్కూల్‌లో ఇద్దరు, ప్రగతి విద్యాలయంలో ఒక్కరు, శ్రీవాణి స్కూల్‌లో ఒక్కరు 10/10జీపీఏ సాధించినట్లు ఆయా పాఠశాలల యాజమాన్యాలు తెలిపాయి.

మెరుగైన ఫలితాలు సాధించిన కోదాడ విద్యార్థులు

కోదాడలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో 2094మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 98.23శాతంతో 2057మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కోదాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 95.24శాతం ఫలితాలు సాధించారు. 651మందికి 620మంది ఉత్తీర్ణత సాధించారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో 136 మందికి 123 మంది ఉత్తీర్ణులై 90.5శాతం ఫలితాలు సాధించారని ఎంఈవో సలీంషరీఫ్ తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ చైతన్య, జయ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని దండా వెంకటయ్య, జయ, వేణుగోపాల్ తెలిపారు.

●కోదాడ మండలంలోని గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.సమంత 10/10 జీపీఏ, ఇదే గ్రామానికి చెందిన కె.కల్పన 10/10జీపీఏ సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థినులను ఎంఈవో సలీంషరీఫ్ అభినందించారు.

● కోదాడ మండలంలోని కొమరబండ తేజ విద్యాలయ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. మొత్తం 38 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇద్దరు విద్యార్థులు ప్రవీణ్, ధరణిశ్రీ 10/10జీపీఏ సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాలరావుతో కలిసి ఆమె అభినందించారు.

●మోతె మండలం 88.42 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గోపాల్‌రావు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు చెందిన 191మంది విద్యార్థులకు 168 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, వీరిలో బాలురు 102మంది, బాలికలు 88మంది ఉన్నారన్నారు. మోతె, నామవరం, పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. తుమ్మగూడెం పాఠశాల విద్యార్థి అభిరామాచారి. 8.8జీపీఏ సాధించాడు. మోతెలో గీతిక 8.3, నామవరంలో మేఘన 8.3జీఏపీ సాధించారు.

●చిలుకూరు మండలంలో పదో తరగతి విద్యార్థులు 97.16శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ముక్కా చరణ్ సాయి 9.5జీపీఏ, కొండాపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన శివమణి 9.5జీపీఏ సాధించారు. గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 68మందికి 68మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

●తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. పాఠశాలకు చెందిన 87మంది విద్యార్థులకు 87మంది ఉత్తీర్ణత సాధించారని, ఏనుగుల వర్ష 9.7/10జీపీఏ సాధించింది.

● తిరుమలగిరి మండలంలోని వెలిశాల, తొండ, గుండెపురి, తాటిపాముల ఉన్నత పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. జలాల్‌పురం ఉన్నత పాఠశాలలో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. వెలిశాల ఉన్నత పాఠశాల విద్యార్థిని జాటోత్ శిరీష 9.5జీపీఏ సాధించిందని ఎంపీవో శాంతయ్య తెలిపారు.

● తిరుమలగిరి మునిసిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఎర్ర కీర్తిప్రియ 10/10జీపీఏ సాధించిన మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ నగేష్ తెలిపారు. షేక్ ఆసియా 9.8జీపీఏ సాధించిందని, జడ్పీహెచ్ ఎస్‌లో 97శాతం ఉత్తీర్ణత సాధించారని, 103మంది విద్యార్థులకు 100మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు.

●తుంగతుర్తి మండలంలో పదో తరగతి విద్యార్థులు 97.2శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో బోయిన లింగయ్య తెలిపారు. మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాల్లో 514మంది పరీక్ష రాయగా 500మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.

● అర్వపల్లి మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో బాలునాయక్ తెలిపారు. అర్వపల్లి, నాగారం కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అర్వపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెన్నబోయిన పల్లవి 10/10జీపీఏ, అదే పాఠశాలకు చెందిన మేకల మహేశ్వరి 10/10జీపీఏ సాధించారు.



ప్రవీణ్ 10/10జీపీఏ



ధరణిశ్రీ 10/10జీపీఏ



మేకల మహేశ్వరి 10/10జీపీఏ

మాదిగల మద్దతు కాంగ్రెస్‌కే



సమావేశంలో మాట్లాడుతున్న చింతా బాబు

కోదాడ టౌన్, ఏప్రిల్ 30: కాంగ్రెస్ పార్టీకే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడలో పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడుమేడి పాపయ్య ఆదేశాల మేరకు మాదిగలంతా ఐక్యంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులను బీఆర్ఎస్ పార్టీ ఇతర పథకాలకు మళ్లించిందని, దళితబంధు పేరిట మాదిగలను మోసం చేసిందని ఆరోపించారు. మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జానయ్య, రాష్ట్ర కార్యదర్శి బి.అబ్రహం, జిల్లా కార్యదర్శి స్వామి, కోదాడ, అనంతగిరి, మోతె మండలాల అధ్యక్షులుఎస్.ప్రసాద్, శ్రీనివాస్, వినోద్, మునగాల మండల నాయకులు రాంబాబు, పెదమర్తి బాబూరావు, వేణు, వినయ్‌కుమార్, గోపి, రాహుల్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం



మాట్లాడుతున్న వీరయ్య

కోదాడ, ఏప్రిల్ 30: కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఎం.వీరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరిక భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయసంకల్ప యాత్రలో భాగంగా కోదాడలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన లౌకిక వాదం కాంగ్రెస్ పాలనలోనే అమలవుతుందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. బీఆర్ఎస్ పేదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీలేదన్నారు. సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బొలిశెట్టి నాగేంద్రబాబు, దొంగరి వెంకటేశ్వర్లు, రామినేని శ్రీనివాసరావు, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా జ్ఞానసుందర్

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని సూర్యాపేట నియోజకవర్గ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఎ.జ్ఞానసుందర్‌ను నియమించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు.

సూక్ష్మ కళాకారుడి కళా ప్రదర్శన

కోదాడ, ఏప్రిల్ 30: మేడే సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు, పెన్సిల్ మొనపై 8మిల్లీమీటర్ల ఎత్తులో బిగించిన పిడికిలి ఆకారాన్ని, 10మిల్లీమీటర్ల ఎత్తులో రంపం ఆకారాన్ని, ఐదు మిల్లీమీటర్ల ఎత్తులో సుత్తి ఆకారాన్ని చెక్కి అబ్బురపర్చారు.



పెన్సిల్ మొనపై సైదులు చెక్కిన ఆకారాలు

బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి

అర్వపల్లి, నూతనకల్, మద్దిరాల ఏప్రిల్ 30: బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌తో కలిసి మంగళవారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో, నూతనకల్ మండల కేంద్రంలో, ఎర్రపహాడ్ గ్రామంలో, మద్దిరాల మండలంలోని గోరెంట్ల, గుమ్మడవెల్లి, కుక్కడం, పోలుమళ్ల, చందుపట్ల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గానికి రూ.1000కోట్లతో రెండు జాతీయ రహదారులను తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు. బూర నర్సయ్యగౌడ్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కడియం రామచంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, పగిళ్ల శంకర్, కాప రవి, బైరబోయిన నాగయ్య, అశ్విన్, కీర్తి వెంకటేశ్వర్లు, మద్ది సంజీవరెడ్డి, మల్లెపాక సాయిబాబా, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బత్తిని లింగయ్య, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనంతుల పాపయ్య, జలగం అచ్చయ్య, భూతం సాగర్, మహేష్, ఆకుల ఉప్పలయ్య, కన్న వీరన్న, మనోజ్, శ్రీహరి పాల్గొన్నారు.



అర్వపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు

కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలే: జగదీష్‌రెడ్డి



సూర్యాపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 30: లోపాయకారి ఒప్పందాలు చేసుకున్న కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. .ఎ నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలో, మండలంలోని సోలిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 16 పార్లమెంట్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆరే శ్రీరామరక్ష అని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడీ భిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాలి అనంతరెడ్డి. ఉప్పల సైదులు, వెంకట్‌రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి

కోదాడ, ఏప్రిల్ 30: ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల ఎనిమిది గంటలు పనివిధానం అమలుచేయాలని సీపీఎం కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు కోరారు. మంగళవారం కోదాడలో ఆయన మాట్లాడారు. ఎనిమిది గంటల పనివిధానం అమలుచేసినప్పుడే కార్మికులు మానసిక, శారీరక అలసట లేకుండా ఉత్సాహంగా పనిచేస్తారన్నారు. సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలుచేయాలన్నారు. కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తే ఉద్యమాలతో పనేలేదని, ఆదిశగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. మేడే ఉత్సవాలను కార్మికులు విజయవంతం చేయాలన్నారు.

'కార్యకర్తలు అధైర్యపడొద్దు.. అండగా ఉంటా'

మద్దిరాల, ఏప్రిల్ 30: నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి స్థానంలో పోటీచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, కందూరు విష్ణువర్దన్‌రెడ్డి, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్‌రావు, పాలబిందెల శ్రీను, వెంకన్న, పాతూరి లింగారెడ్డి పాల్గొన్నారు.

'ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి'

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 30: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ ప్రభుత్వాన్ని ఓడించి కార్మికులను కాపాడుకోవాలన్నారు. కార్పొరేట్ శక్తులకు మోదీ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకు దోచిపెడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కులాలు, మతాల పేరిట వర్గ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. సమావేశంలో దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్,యల్లావుల రమేష్, గౌతమ్ రమణ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్: అన్నదానం మహాదానమని మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్ అన్నారు. వ్యాపారి గండూరి రామస్వామి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రంథాలయంలో కూల్, హాట్ వాటర్ ఫ్రిజ్‌ను బహూకరించారు. కార్యక్రమంలో గండూరి ప్రకాష్, జానీ, గండూరి రామస్వామి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సూర్యాపేటఅర్బన్, కోదాడ టౌన్: సూర్యాపేటలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో, కోదాడలోని పెన్షనర్స్ భవన్‌లో ఏప్రిల్‌లో జన్మించిన రిటైర్డు ఉద్యోగుల పుట్టినరోజు వేడులకను నిర్వహించారు. సూర్యాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం సూర్యాపేట అధ్యక్షుడు దండ శ్యాంసుందర్‌రెడ్డి, కోదాడలోని నిర్వహించిన కార్యక్ర మంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య మాట్లాడుతూరిటైర్డు ఉద్యోగులు వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని అన్నారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు, వి.రాములు, జి.సోమయ్య, వీరయ్య, మేరి, నిర్మల, ఏనరేందర్‌రెడ్డి, కె. లింగారెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, జగన్మోహన్, హనుమారెడ్డి, అమృతరెడ్డి, విద్యాసాగర్, వరప్రసాద్‌రావు, భ్రమరాంబ, శోభ, రఘువరప్రసాద్, నరసయ్య, భిక్షం పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: బూరుగడ్డ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మణ్‌రావు, కుంట వెంకటేశ్వర్లు, హరీష్‌కుమార్, మనోహర్, గోవిందరెడ్డి, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, మఠంపల్లి: మేడేను విజయవంతం చేయాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. మంగళవారం పట్టణంలోని రైస్‌మిల్లు కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వెంకన్న, రామయ్య పాల్గొన్నారు.

● మఠంపల్లి మండల వ్యాప్తంగా కార్మికుల దినోత్సవం మేడేని నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ కోరారు. ఈ మేరకు . మండలంలోని భోజ్యతండా, భీమ్లాతండాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భూక్య పాండునాయక్, రస్‌మియా, జగన్మోహన్‌రెడ్డి, వినోద్, కంటు కోటయ్య, కె.వెంకటేశ్వర్లు, హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీటీసీల ఫోరం పాలకవీడు మండల అధ్యక్షుడు మీసాల ఉపేందర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామకృష్ణ, సుబ్బు, ఉపేందర్, రాజు, శేషగిరి పాల్గొన్నారు.

కోదాడ: కోదాడ బాలుర ఉన్నత పాఠశాల నిర్వహించే ఈనెల మూడో తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే బాల విజ్ఞాన మేళాను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక నాయకుడు డీఎస్ స్వామి సూచించారు. ఈ మేళాను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళాలో ఆట పాటలతో పాటు బోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవకరుణ, తహసీల్దార్ సాయిగౌడ్, చందా శ్రీను, జాఫర్, ఆంజనేయులు, రామనర్సయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: వరికొయ్యలకు నిప్పు పెడుతున్నందున గ్రామాల్లో హరితహారం మొక్కలు, పండ్ల తోటలు, వ్యవసాయ మోటార్లు దగ్ధమవుతున్నాయని మండల వ్యవసాయాధికారి పాలెం రజిని తెలిపారు. మండల కేంద్రంలో రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వరి కొయ్యలకు నిప్పుపెట్టడంతీఠ కలిగే అనర్థాలపై క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. రైతులు కల్లం చేసిన తరువాత మిగిలిన గడ్డిని తగలపెట్టకూడదని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు

గరిడేపల్లి: మండల కేంద్రంలోని బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీ-1 సభ్యురాలు కడియం స్వప్న తండ్రి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి బావ తాటి నర్సిరెడ్డి మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఎంపీటీసీలు ఇసాక్, మేకల స్రవంతి శోభన్‌బాబు, కీతా రామారావు, కుక్కడపు గుర్వయ్య, రాంసైదులు, మన్సూర్ అలీ, బండ్ల గోపాల్, సైదులు, యాకుబ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ, కార్నర్ మీటింగ్ ప్రచారానికి సంబంధించి మండలంలోని అన్ని గ్రామశాఖల అధ్యక్షులతో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. కార్యక్రమంలో పడిపాడు నర్సయ్య, భువనగిరి పార్లమెంట్ అసెంబ్లీ కోఆర్డినేటర్ సామ అభిషేక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని ఎంపీడీవో గాలి శోభరాణి అన్నారు. నాగారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శోభరాణి ఉద్యోగ విరమణ చేశారు. విర ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 35 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాననన్నారు. ఈ సందర్భంగా శోభారాణిని కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యలయంలో ఎంపీవో ధార శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య సీనియర్ అసిస్టెంట్ అక్తర్, రవి, ఏపీఎం శోభ, జూనియర్ అసిస్టెంట్లు వెంకన్న, జానీమియా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.